## కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

కేటీఆర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 24: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలాంటి ప్రణాళికలతో ముందుకెళ్తున్నామో కేటీఆర్‌కు వివరించినట్లు సతీశ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. పార్టీని తిరిగి పూర్వస్థితిలోకి తీసుకు రావాలనే పలు కీలక అంశాలపై కేటీఆర్ దిశానిర్దేశం చేశారని ఆయన తెలిపారు. కేటీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతో వచ్చే స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి అధిక స్థానాలకు దక్కేలా కృషి చేస్తామని చెప్పారు.

## గురుకులాలను గాలికొదిలేసిన ప్రభుత్వం

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

సిద్దిపేట, సెప్టెంబర్ 24 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గురుకులాలను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో వాటిని పట్టించు కోవడం లేదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమై సగం రోజులు గడిచినా ఇప్పటి వరకు విద్యార్థులకు కనీసం యూనిఫామ్‌లను సైతం అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేశ్, రాములు, ఆదర్శ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఎమ్మెల్యే ఇంటిపై దాడి సిగ్గుచేటు

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

సిద్దిపేట, సెప్టెంబర్ 24 : నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేయడం సిగ్గు చేటని బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యవుల శ్యాంయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆకుల సతీశ, మెరుగు మాదవ్, గోవిందారం రవి, పడిగే ప్రశాంత్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న గూండా రాజకీయలను బీఆర్‌ఎస్వీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వంశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### దుండగులను శిక్షించాలి

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24 : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, పార్టీ మండల సీనియర్ నాయకుడు సూకురి లింగం అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు గొల్ల రాములు, వెంకటయ్య, కిష్టయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసి నిర్మాణాలు చేపట్టండి

ఆందోళన చేస్తున్న భూనిర్వాసితులు

వర్గల్,సెప్టెంబర్24: ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతే కంపెనీల నిర్మాణాలు చేపట్టాలని వర్గల్‌లోని భూనిర్వాసితులు తెలిపారు. భూనిర్వాసితులు చేస్తున్న ఆందోళన మంగళవారం రెండోరోజుకు చేరింది. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన వారు పెద్ద ఎత్తున నిరసన పాయింట్‌కు చేరుకొని హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. అధికారులు సకాలంలో స్పందించకుంటే కంపెనీల నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు గోవర్ధన్‌రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, పసుల రమేశ్, యాదగిరి, రమేశ్, అంజయ్య, శివయ్య, దుర్గాప్రసాద్‌తో రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతో వికాసం

- సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత
- ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు

సిద్దిపేట టౌన్: ఉత్తమ సేవలు అందించి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించిన ప్రిన్సిపాల్ సునీత

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 24: సామాజిక సేవతో మానసిక వికాసం కలుగుతుందని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత అన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి మధుసూదన్, అధ్యాపకులు శ్రద్ధానందం, రాణి, పుణ్యమ్మ, బాలకిషన్ పాల్గొన్నారు.

**మానవ సేవే.. మాధవ సేవ**

గజ్వేల్, సెప్టెంబర్ 24 : మానవ సేవే.. మాధవ సేవ అని డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణపతిరావు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవానం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మద్దూరులో..**

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 24 : మద్దూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు శ్రమదానం నిర్వహించి, కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి ఎన్‌ఎస్‌ఎస్ ప్రో గ్రాం అధికారి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో..**

హుస్నాబాద్, సెప్టెంబర్ 24: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికలు, బాలుర జూనియర్ కళాశాలల్లో ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు దామెర కరుణాకర్, రణధీర్, అధ్యాపకులు రవీందర్, సదానందం, లక్ష్మయ్య, నిర్మలాదేవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

నంగునూరు, సెప్టెంబర్ 24: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్మెట ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఎంఈవో దేశిరెడ్డితో కలిసి డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో ఆడి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమౌళి, లలితా భవాని, భాగ్యలక్ష్మి, జ్యోతి, శారద, రాజు, నరేశ్, రమేశ్ పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెంచాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 24 : ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గజ్వేల్ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివితే ఇంజినీరింగ్ తదితర కోర్సులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని, ఉచితంగా విద్యనభ్యసించవచ్చన్నారు. రాష్ట్రంలోని కళాశాలలకు తలమానికంగా ఉన్న ఎడ్యుకేషన్ హబ్‌లో అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు.

## ఉత్తర్వులు సవరించి ఉపాధ్యాయులను కేటాయించాలి

మాట్లాడుతున్న సామగారి నాగిరెడ్డి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను సవరించి ఉపాధ్యాయులను కేటాయించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు సోమగారి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో 25ను సవరించాలని కోరారు. సమావేశంలో పీఆర్‌టీయూ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సిద్ది వెంకటేశం పాల్గొన్నారు.

**జీవో 25ను రద్దు చేయాలి**

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 24: ప్రభుత్వం విడుదల చేసిన జీవో 25ను వ్యతిరేకిస్తూ మంగళవారం పట్టణంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సైన్స్ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహాచారి, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక (కుకునూరుపల్లి), సెప్టెంబర్ 24: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నాడు. మంగళవారం కొండపాక మండలానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు బీఆర్‌ఎస్ కొండపాక మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్‌తో కలిసి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు దవాఖానలో వైద్యం చేయించుకోలేని వారు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, పెద్ది మల్లేశం, కాట కిష్టయ్య, ముత్యాల రాజు, గాదగొని రాకేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్లు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 24 : చేర్యాల మండలంలోని కమలాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కుళ్లిపోయిన కోడిగుడ్లు కలకలం రేపాయి. చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు కుళ్లిపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అం గన్‌వాడీ కేంద్రాలకు కాంట్రాక్టర్ నాసిరకమైన కుళ్లిపోయిన కోడిగుడ్లను సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పురుగుపట్టిన కంది పప్పును లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఐసీడీఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న గుడ్లు, ఇతర సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ కేంద్రం టీచర్ జ్యోతిని వివరణ కోరగా తమకు పై నుంచి వచ్చిన గుడ్లనే లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని కొంతమంది పది రోజుల క్రితం గుడ్లను తీసుకెళ్లి, ఇప్పుడొచ్చి ఆ గుడ్లు పాడయ్యాయని కావాలని రాద్ధాంతం చేస్తున్నట్లు తెలిపారు.

## వర్గల్ నవోదయకు పీఎం శ్రీ హోదా

వర్గల్ నవోదయ విద్యాలయ సమితి

వర్గల్, సెప్టెంబర్ 24: వర్గల్ నవోదయ విద్యాలయ సమితికి పీఎం శ్రీ హోదా దక్కిందని ప్రిన్సిపాల్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022లో భారతప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న 14,500 విద్యాలయాల్లో విద్యావిధానం, వసతులు బోధనపరమైన ఏర్పాట్లు, క్రీడలు తదితర అంశాల్లో అధ్యయనం చేశారని తెలిపారు. దేశంలో పలు విద్యాలయాలతోపాటు వర్గల్ నవోదయ విద్యాలయం ఉత్తమ విద్యాలయంగా ఎంపికైనట్లు తెలిపారు. దీంతో నవోదయకు విద్యాపరమైన అభివృద్ధికి కేటాయించే నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాకుండా కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ ద్వారా నేరుగా వర్గల్ నవోదయకే నిధులు అందనున్నట్టు తెలిపారు. పీఎం శ్రీ హోదా రావడంపై నవోదయ విద్యాలయ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 24 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 33కేవీ ధూళిమిట్ట లైన్‌లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ధూళిమిట్ట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ధూళిమిట్ట, బైరాన్‌పల్లి, బెక్కల్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సింగిల్ ఫేజ్, త్రీఫేజ్ కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

### నేడు ఉగాది కవి సమ్మేళనం

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 24 : ఉగాది కవి సమ్మేళనం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కవులు, రచయితలు, గాయకులు స్థానిక దేవర కనకయ్య ఇంట్లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

### దేవీ శరన్నవరాత్రోత్సవాల అధ్యక్షుడిగా సురేశ్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24: మిరుదొడ్డిలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవా ల అధ్యక్షుడిగా కుమ్మరి సురేశ్‌ను మంగళ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపా ధ్యక్షులుగా నరేశ్, నాగరాజు, అజయ్, పరశురాములు, సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కార్యదర్శులుగా సక్క సాయి కుమార్, రాజు అరుణ్ కుమార్, నందు, నవీన్, కోశాధికారిగా విజయ్‌ను ఎన్నుకున్నారు.

### కరెంట్ షాక్‌తో రైతు మృతి

అంజయ్య (ఫైల్)

దుబ్బాక, సెప్టెంబర్ 24: కరెంట్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన ఘటన రఘోత్తంపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గౌరి అంజయ్య (70) సోమవారం తన వ్యవసాయ పొలంలో ఒడ్డుపై గడ్డిని కోస్తుండగా బోరు మోటారు కేబుల్ వైరు తెగి ఆయనకు షాక్ ఇవ్వడంతో కింద పడిపోయాడు. గమనించిన ఆయన కుమారుడు నరేశ్ అక్కడికి వెళ్లే సరికి అంజయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### బస్సులు లేక విద్యార్థుల ఇబ్బందులు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24: బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మిరుదొడ్డి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ అర్చనాప్రియదర్శిని అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాఠశాల ముగిసే సమయానికి ముందే బస్సులు వెళ్లిపోతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాలల సమయానికి అనుకూలంగా నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### చెట్ల తొలిగింపు

చేర్యాల, సెప్టెంబర్24: చేర్యాల పరిధిలోని కడవేర్గు, చుంచనకోట గ్రామాలకు వెళ్లే రోడ్లపై మంగళవారం వీచిన ఈదురు గాలులకు చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దీంతో రాకపోకలు స్తంభించాయి. స్పందించిన చేర్యాల సీఐ శ్రీనివాస్, ఎస్సై నరేశ్ స్థానికుల సహాయంతో రోడ్లకు అడ్డంగా పడిన చెట్లను తొలిగించారు.

### ఓటరు నమోదు పక్కాగా చేపట్టాలి

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 24: రాష్ట్రంలో ఓటరు నమోదు కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈఆర్‌వో నెట్ 2.0పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగాల సాధనపై అవగాహన

రాయపోల్, సెప్టెంబర్ 24: మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో గజ్వేల్‌లోని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రభుత్వ ఉద్యోగంపై అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొగుట సీఐ లతీఫ్ హాజరై యువతకు పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో బేగంపేట ఎస్సై అమృత్,మాజీ ఎంపీటీపీ పిట్ల వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్యామల కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి మంకిడి స్వామి, నాయకులు బాల్లమల్లు ముదిరాజ్, ప్రసాద్ పాల్గొన్నారు.

### పీఎస్ ఎదుట గుడికందుల గ్రామస్తుల ఆందోళన

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24 : గ్రామస్తులను భయ భ్రాంతులకు గురి చేసిన యువకుల పై ఫిర్యాదు చేసినా ఎస్సై చర్యలు తీసుకోవడం లేదని తొగుట మండల పరిధిలోని గుడి కందుల గ్రామస్తులు మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్ ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. యువకులను సిద్దిపేట కార్యాలయానికి పిలిపించి సమగ్రంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు ఏసీపీ మధు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

### ఏఈవోలకు శిక్షణ

కొండపాక (కుకునూరుపల్లి), సెప్టెంబర్ 24: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజుల పాటు నీటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాలంతరి సంస్థ అధికారి సునీత, అన్నపూర్ణ, గజ్వేల్ ఏడీఏ బాబునాయక్, మండల వ్యవసాయాధికారి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ

మహిళా సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఆర్‌ఎం, ఐకేపీ సిబ్బంది

హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబర్ 24: పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు హుస్నాబాద్, అక్కన్నపేట, కట్కూరు బ్రాంచ్ పరిధిలోని 32 స్వశక్తి మహిళా సంఘాలకు రూ. 6కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును రీజనల్ మేనేజర్ బీ బాలనాగు మహిళా సంఘాల సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు గిరిమోజు నాయక్, రమేష్, జ్యోత్స్న, నెహ్రూ, స్వాతి, రవిబాబు, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, సీసీలు భిక్షపతి, శివచరణ్‌సింగ్, రాజు, ప్రసాద్, తిరుపతి, శ్రీలత, వినీత్, జితేందర్, వీవోఏలు, స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వాహనదారులకు విన్నూత రీతిలో అవగాహన

హెల్మెట్ పెట్టుకున్న వాహనదారులకు ఆపిల్స్ ఇస్తున్న సీఐ శ్రీను, ఎస్సై నరేశ్

చేర్యాల, సెప్టెంబర్ 24 : పట్టణంలోని వాహనదారులకు మంగళవారం చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై నరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు విన్నూత రీతిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ పెట్టుకున్న ద్విచక్ర వాహనదారులకు ప్రోత్సహించేలా ఆపిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రాజీ మార్గమే.. రాజ మార్గం

మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 24: ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే కేసుల్లో రాజీపడేలా కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సీపీ అనురాధ సూచించారు. మంగళవారం సిద్దిపేట కమిషనర్ కార్యాలయంలో కోర్టు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సీపీ జాతీయ మెగా లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, సీసీ ఆర్బి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేత

బహుమతులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 24: మిరుదొడ్డిలో మంగళవారం ఎస్‌జీఎఫ్ క్రీడలు ముగిసాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో జోగు ప్రభుదాస్, బీఆర్‌ఎస్ నాయకులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను మరో రాయలసీమ చేస్తారా?


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిన్నకోడూరు, సెప్టెంబర్ 24 : తెలంగాణ రాష్ట్రాన్ని మరో రాయలసీమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, బీఆర్‌ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, గుండెల్లి వేణులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇచ్చిన హామీలపై ప్రజలను మాట్లాడకుండా చేయడానికే కాంగ్రెస్ కార్యకర్తలను గుండాలుగా తయా రు చేసి బీఆర్‌ఎస్ నాయకులపై, ఇండ్ల పైన దాడులు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.

### సురభి కళాశాలలో పొగాకు నిలుపుదల కేంద్రం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 24: మండల పరిధిలోని మిట్టపల్లిలో ఉన్న సురభి మెడికల్ కళాశాలలో మంగళవారం పొగాకు నిలుపుదల కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ రఫీ, డైరెక్టర్ రామ్ ప్రసాద్, సూపరింటెండెంట్ శివరామాచారి, హెచ్‌వోడీలు కరుణాకర్, రాజేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హరీశ్, దేవిక, క్లినికల్ సైకాలజిస్టు లీలా, పీఆర్‌వో పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

### కాటమయ్య రక్షణ కవచంపై శిక్షణ

హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబర్ 24: మండలంలోని పందిల్ల గ్రామంలో మంగళవారం గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం(సేఫ్టీ మోకు) వాడకంపై ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నియోజకవర్గ చైర్మన్ మార్క అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రేపు మహాధర్నా

కొండపాక (కుకునూరుపల్లి), సెప్టెంబర్ 24: గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి కోరారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దెడ సాంఘిక సంక్షేమ కళాశాలలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, గురుకులాల జిల్లా కన్వీనర్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పంటల నమోదు పరిశీలన

బెజ్జంకి, సెప్టెంబర్ 24: మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న వ్యవసాయ పంటల ఆన్‌లైన్ నమోదును జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక మంగళవారం పరిశీలించారు. ఆమె వెంట ఏవో సంతోష్, ఏఈవో రచన ఉన్నారు.

### హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 24: మండలంలోని మీర్జాపూర్ పీహెచ్‌సీలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా హెచ్‌ఐవీ, ఎయిడ్స్, సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సదాకృష్ణ ,ఐసీటీసీ కౌన్సిలర్ ఆర్ తిరుపతి, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న కళాకారుడు పిన్నిటి రత్నం తదితరులు

కొమురవెల్లి, సెప్టెంబర్ 24 : మండలంలోని కిష్టంపేటకు చెందిన గడ్డం మురళీ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ఫోన్‌లో పరామర్శించడంతో పాటు మిత్రుల ద్వారా రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సారథి కళాకారుడు పిన్నిటి రత్నం, దాసు, గడ్డం పరశురాములు, రాయల ప్రభాకర్, ఓంకార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేత

స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేస్తున్న పాశికంటి నరేందర్‌వనజ

చేర్యాల, సెప్టెంబర్ 24 : మండల పరిధిలోని కొత్త దొమ్మాట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లక్ష్మమ్మ–రాందాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశారు. పాశికంటి నరేందర్‌వనజ (ఎన్‌ఆర్‌ఐ) మంగళవారం తమ మనువరాలు పుట్టినరోజు సందర్భంగా కాంప్లెక్స్ హెచ్‌ఎం అయిలయ్య, మహిళ కమిషన్ రిటైర్డు డైరెక్టర్ పాశికంటి శారదతో కలిసివిద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పాశికంటి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

విరాళాలు సేకరిస్తున్న నిరుద్యోగ కళాకారులు

గజ్వేల్, సెప్టెంబర్ 24: ఖమ్మం వరద బాధితుల సహాయార్థం తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం రాష్ట్ర పిలుపు మేరకు గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం సంఘం బాధ్యులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు మాట్లాడుతూ.. ఈ విరాళాలను రవీంద్రభారతిలో అన్ని జిల్లాల కళాకారులతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రుల ఆధ్వర్యంలో సీఎం సహాయనిధికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాకారులు కుంచె శ్రీనివాస్, భుజంగం, ప్రసాద్, నరేశ్, బాబు, ప్రవీణ్, స్వామి, నర్సింహులు, సిరియాలు, రాజేందర్, ఎల్లం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నకిలీ మందులు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దుచేస్తాం

వర్గల్, సెప్టెంబర్ 24: ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలు ఉల్లంఘించి కాలం చెల్లిన మందులు, విత్తనాలు అమ్మితే షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక తెలిపారు. మంగళవారం వర్గల్‌లోని పలు ఫర్టిలైజర్ల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కాలం చెల్లిన మందులు, విత్తనాలు అమ్మేవారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ ధరలకన్నా ఎక్కువ ధరలకు అమ్మితే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం ఆయా షాపు ల్లో రికార్డులను పరిశీలించారు.

## యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ

సిమెంట్ బెంచీని ప్రారంభిస్తున్న గంప శ్రీనివాస్

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 24 : సిద్దిపేట వాసవి, వనిత, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ న్యూ హైస్కూల్ మైదానంలో క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం మూడు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్, నేతలు మంకాల నవీన్ కుమార్, యాద శ్రీనివాస్, మంకాల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, మర్యా ల వాణి, హరికిరణ్, నాగేందర్, దామోదర్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT : SIRCILLA.**
**O.S. No. 11 of 2023**
Between:
Bongoni Ravi ...Pet/plaintiff.
AND
Koduthula Bhojaiah ...Res/Defendants.

To, Koduthula Bhojaiah, s/o. Sangaiah, aged: 49 years, occ: Agriculture, r/o.H.No.19-34/B, KCR colony, Prashanth Nagar, Siddipet Mandal, Siddipet District.
Take notice that the above-named plaintiff filed suit against you for specific performance and the said suit is posted on: 29-10-2024 at 10.30 A.M. for your appearance.
So, you must appear personally or through an advocate on the said date and time before the above court failing which case will be decided in your absence as per law.
"By order of the court"
Sd/- **CH. MAHESH GOUD**
**V.GOVARDHAN REDDY**
Advocates, Sircilla.

**PUBLIC NOTICE**
The public in general are here by informed that Sri Katukam Sreenivas, S/o. Narsaiah, has approached my client i.e., A.P. Grameena Vikas Bank, Branch: Gajwel for sanction and release of loan and offered his property i.e., Plot bearing No. 6, admeasuring 126.50 Sq.yards in Sy.No. 132/E, situated at Mutrajpally Village of Gajwel Mandal, Siddipet District, cover under Registered Sale Deed No. 7457/2019 of SRO Gajwel and further informed that one of the Link Document bearing No. 2873/ 1993 of S.R.O. Gajwel was lost beyond recovery. In this connection the public are informed to submit objections if any within 5 days of this publication to me for mortgaging the above property in favour of my client-bank. If no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections and my client-bank will proceed further. Later no objections will be entertained.
Sd/- **G.KALI PRASAD,** Advocate,
Gajwel, District Siddipet,
**Cell No. 9440493461.**